TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 98 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మార్చి 9, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



# అదుపు తప్పుతున్న నిత్యావసరాల ధరలు



**దిగుమతులతో రైతులకు దక్కని గిట్టుబాటు**

**న్యూఢిల్లీ, మార్చి8(పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

5

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- వేకువజామునుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- అభిషేకాలు, లింగార్చనలు నిర్వహణ
- వేయిస్తంభాల గుడిలో కిషన్ రెడ్డి పూజలు



**విజయవాడ/హైదరాబాద్, మార్చి8(పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, కొమురవెల్లి, కొడ్వటూరు, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

2

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

**విజయవాడ, మార్చి8(పీపుల్స్ మోటివేషన్) :**

మహాశివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలు శివ భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మవారి సమీపంలోని భవాని జల శివాలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. యనమలకుదురు శివాలయంలో తెల్లవారుజాము నుంచి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు మినహా ఎటువంటి వాహనాలను పోలీసులు అనుమతించడం లేదు. ఇంద్రకీలాద్రిపై భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, వన్ టౌన్ పాత శివాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## మహిళా దినోత్సవ కానుక

సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ

ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

2






తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు









- వేకువజామునుంచే ఆలయాలకు పోతెత్తిన భక్తులు
- అభిషేకాలు, లింగార్చనలు నిర్వహణ
- వేయిస్తంభాల గుడిలో కిషన్ రెడ్డి పూజలు

**విజయవాడ/హైదరాబాద్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిట లాడుతున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శ నానికి పోటెత్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేము లవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, కొమురవెల్లి, కొద్వటూరు, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహిం చనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత వేయిస్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్తేశ్వర స్వామి ఆలయాల్లోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని గుంటి మల్లన్న, తీర్థాల, కూసుమంచి, పెనుబల్లి, మధిరల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

## ఎపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

- నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం
- పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



**అమరావతి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచాయారమ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళహస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమిఘాట్, కృష్ణవేణి, పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కులను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజామునుంచే శివుడికి భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి..స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పుస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వారకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిలతీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## మహిళా దినోత్సవ కానుక

- సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ
- ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

**న్యూఢిల్లీ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

## మహిళా దినోత్సవ ఘనత

- రాజ్యసభకు సుధామూర్తి
- నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవ స్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధా మూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి కోటాలో ఆమె పెద్ద సభలో అడుగు పెట్టబోతున్నారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా మూర్తి చేసిన కృషి అపారమైనదని ప్రధాని మోదీ కొనియాడారు. మన దేశం విధిని రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుందన్నారు. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటు పదవీకాలం కావాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ఒక ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆమె భర్త ఎన్ఆర్ నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు. సుధా మూర్తి రచయిత, దాతృత్వాన్ని నమ్ముతారు. 2006లో ఆమె చేసిన సామాజిక సేవకు గానూ ప్రభుత్వం భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీని అందుకున్నారు. 2023లో ఆమెకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ భూషణ్ కూడా లభించింది.

## మహాశివరాత్రి ఉరేగింపులో విషాదం

### శివ బారాత్‌లో 14 మంది చిన్నారులకు విద్యుద్ఘాతం

**కోట, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

మహాశివరాత్రి రోజు ఉరేగింపులో విషాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ లోని కోటాలో శివ బారాత్ ఉత్సవంలో దాదాపు 14 మంది చిన్నారులు విద్యుతాఘాతానికి గురైయ్యారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. కాళీ బస్తీ నుండి భక్తులు కలశంతో ఉరేగింపుగా బయలుదేరారు. అదే సమయంలో ఓ పిల్లవాడు 20 ఫిట్స్ ఉండే ఐరన్ పైప్ పట్టుకొని వెళు _న్నాడు. పైప్ హైటెన్షన్ వైర్లకు తాకి బాబుతో పాటు చుట్టు పక్కల ఉన్న 13 మందికి తీవ్ర గాయాలైయ్యాయి. వారిని కోటలోని ఓఃహా హాస్పిటల్ లో చేర్పించి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. సీరియస్ గా ఉన్నవారిని జైపూర్ లోని మరో హాస్పిటల్ కు రిఫర్ చేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । మార్చి 9 । 2024

జనరల్ న్యూస్ 03

# మీ ఓటు మీ భవిష్యత్తు




- **కలలకు రెక్కలు పతకాన్ని ప్రారంభించిన నారా భువనేశ్వరి**

**పత్తికొండ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

రాబోయే ఎన్నికల్లో విద్యార్థుల భావితరాల తలరాతలు బాగుండాలి అన్నా.. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవలన్నా అది కేవలం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని నారా భువనేశ్వరి అన్నారు. కర్నూలు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని గోపాల్ ప్లాజాలో టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి హాజరయ్యారు. 2024 సంవత్సరంలో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకుని యువతతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టిన నారా భువనేశ్వరి కార్యక్రమంలో భవిష్యత్తుకు బాట వేయబోయే యువత సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవాలంటే అది మీ ఓటు హక్కుతో సత్తాచాటాలని నారా భువనేశ్వరి యువతకు సందేశం ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే టిడిపి కు అండగా యువత ఉండాలని భువనేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ టిడిపి ఇన్చార్జ్ కేఈ శ్యామ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బీటి నాయుడు, తుగ్గలి నాగేంద్ర మరియు సీనియర్ నాయకులు, టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు



**పత్తికొండ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ మండల పరిధిలోని రాజుల మండగిరి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతదేశంలో 101 పడమర ముఖం గల శివాలయాల్లో రాజుల మండగిరి క్షేత్రం ఒకటని అన్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీకి భారీ షాక్ 100 కుటుంబాలు టీడీపీలో చేరిక




**పాణ్యం/ఓర్వకల్లు, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం ఉప్పులపాడు గ్రామానికి చెందిన నవ్యాంధ్రప్రదేశ్ జెఏసి అధ్యక్షుడు అయ్యస్వామి,వైసీపీ నాయకుడు రాజుతో పాటు వీరి ఆధ్వర్యంలో 100 వైసీపీ కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో వారి నివాసం మాధవి నందు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని గౌరు దంపతులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించి,స్వాగతం పలికారు పార్టీ లో చేరినవారు సెంట్రింగ్ రాజు, కిషోర్,అనిల్,అరుణ్,సురేష్ పవన్ నాగరాజు,బి మారన్న,లక్ష్మన్న వెంకటేశ్వర్లు, మాల ఆయ్య స్వామి,చేరారు. ఈ కార్యక్రమంలో,ఓర్వకల్లు మండల నాయకులు పాలకోలను సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,ఉప్పలపాడు గ్రామ నాయకులు సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ రంగస్వామి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీ రాములు, అడ్వకేట్ నాగ ముని, బుడ్డ బాషా, మగ్బూల్ పాల్గొన్నారు.




## పండగపూట కూడా తీరని నీటి సమస్య



**గడివేముల, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):**

మండలంలోని తిరుపాడు గ్రామంలో 3,4 వార్డులలో నీటి సమస్యకు పరిష్కారం చూపెవాళ్ళు లేకుండపోయారు. పండగ పూట ట్యాంకర్ బాడుగకు తెచ్చుకొని నీళ్లు నింపుకోవటం జరిగింది. గత కొన్ని నెలల క్రితం కుళాయి కనెక్షన్ కొరకు రూ. 1000/- తీసుకున్న గ్రామ సర్పంచు నెలలు గడుస్తున్నా కూడా నల్లా కి నీళ్లు ఇచ్చే ఆలోచనే లేదు. ఇప్పుడు ఈ వార్డుల ప్రజల అడిగేతే పైపులు ఇస్తాం మీరే కనెక్షన్ వేసుకోండి అని బాధ్యత లేని మాటలు చెబుతున్నారు. గ్రామం కోసం వేయించిన బోర్లలో సర్పంచ్ కు సంబందించిన వారి పొలాల్లో నీళ్లు పెట్టుకోవడానికి వాడుకుంటున్నారు. గ్రామ ప్రజలకు నీళు ఇచ్చేది లేదని, వాటితో వాళ్ళ సొంత పొలాలు పండించుకుంటున్నారు. ఇదే విషయం పంచాయతీ సెక్రటరీ కి చెబితే మాకు సంబంధం లేదని, అది గ్రామ సర్పంచ్ కు సంబంధం అని వాళ్ళుకూడా నిర్లక్ష్యం సమాధానం చెప్పుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం చూస్తే పల్లెటూర్లను ప్రగతి బాటలో నడిపిస్తున్నాం అని ఉత్తమాటలు చెబుతుంటే, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కూడా తీర్చలేకపోతే ఇక గ్రామ సర్పంచ్ ఎందుకు? అధికారులు ఎందుకు? త్వరగా మా వార్డుల్లో నీటి సమస్య తీర్చాలని కోరుకుంటున్నామని. ప్రజలు లేదంటే మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు.

## డోన్ అసెంబ్లీ స్థానాన్ని మహిళలకు కేటాయించాలి


- **ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలెం సుజాత రెడ్డి**



**డోన్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో మహిళల ఓట్లు అత్యధికంగా ఉన్నాయని మహిళల ఓట్లు రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని అయితే 33% మహిళా రిజర్వేషన్ కోటా కింద డోన్ అసెంబ్లీని మహిళలకు కేటాయించాలని అందులో భాగంగా డోన్ అసెంబ్లీ నుంచి అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పాలెం సుజాత రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ స్థానాలలో పోటీ చేయడానికి అప్లికేషన్ వేసుకున్న వారిని విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ముఖాముఖి గా వారి అప్లికేషన్లను పరిశీలించిన వైఎస్ షర్మిల రెడ్డి డోన్ అసెంబ్లీ తరపున అప్లికేషన్ నమోదు చేసుకున్న పాలెం సుజాత రెడ్డి అప్లికేషన్లను కూడా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా బేతంచర్ల మండలం కోలుములపల్లె గ్రామం నుండి 2004 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి నుంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా పనిచేస్తూ వున్న తను గ్రామాలలో కలిగా ఉన్నటువంటి ఎంతోమంది మహిళలకు ఉపాధి కల్పించి , నిరుపేద కుటుంబాలకు తనదైన శైలిలో సహాయం చేస్తూ ఎన్నో కష్టాలలో కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పనిచేస్తూ ఉన్న తనకు అధిష్టానం డోన్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని వారు కోరారు.

## సీఎం రిలీజ్ ఫండ్ అందజేసిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వీరుపాక్షి




**ఆస్పరి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలో శంకరబండ గ్రామానికి చెందిన తంగారాడోనా హనుమంతు గత కొన్ని రోజుల కిత్రము జగన్ అన్న ప్రోగ్రాం కి పత్తికొండ కి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తునా సమయంలో ఎదురుగా లారీ ఢీ కొని కింద పడినాడు అప్పుడు కాలు విరిగిపోయిది అందుకు గాను ముఖ్యమంత్రి వైస్.జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి కింద మంజూరైన రూ. 3,50,000/- రూపాయల చెక్కుని ఆలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి వర్యులు బుసినే విరుపాక్షి బాధితులకు అందచేశారు.

## మహిళా శక్తి అనంతమైనది

**పత్తికొండ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈ ప్రపంచంలో మహిళ శక్తి అనంతమైనదని మహిళలు తలుచుకుంటే దేనినైనా సాధిస్తారని మాజీ ఎంపీపీ ఎస్ నాగరత్నమ్మ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కే పి ఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు రామ్మోహన్ అధ్యక్షతన స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగరత్నమ్మ మాట్లాడుతూ... సహనంలో ఓర్పులో మహిళలకు మించినవారు ఎవరు ఉండరు అన్నారు. ప్రతి కుటుంబంలో తల్లితో మొదలుకొని అక్కా చెల్లెలు భార్య తదితర అందరు మహిళలు కుటుంబానికి ఎంతో తూర్పుగా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాంటి మహిళలను ప్రోత్సహిస్తే మరింత సాధిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక, మైనార్టీ ఉద్యోగుల సంఘం నాయకులు సాలె బొకారియా, జిలాన్, హుస్సేన్, ఫక్రుద్దీన్, ఉపాధ్యాయిని పద్మ వతి ట్రస్ట్ సభ్యులు ఎస్ కాజా హుస్సేన్, ఏ లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# గ్లాసు గుర్తు టీడీపీకీ నష్టం కలిగించనుందా..!

జనసేన పార్టీ గుర్తు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల కు నష్టం కలిగిస్తుందా రాబోయే ఎన్నికలలో జనసేన మరియు తెలుగుదేశం అలాగే బిజెపి పార్టీ కలిసి పోటీ చేసేందుకు ఉత్తమవుతున్నాయని వార్తలు వస్తున్నాయి ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు జనసేన అభ్యర్థులు పోటీలో ఉన్నచోట కాకుండా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో తమ వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయించి వారికి గ్లాసు గుర్తు వచ్చేలాగా వ్యూహరచనలు చేస్తున్నారు ఎన్నికలంటేనే ఎత్తుకు పై ఎత్తు వేసి నయానో భయానో ఇతర రూపకంగానూ నాయకులను కార్యకర్తలను తమ వైపు తిప్పుకొని విజయం సాధించాలనుకోవడం ప్రతి నాయకుడు చేసే పని టిడిపి అభ్యర్థులను ఏ విధంగా అయినా ఓడించి తిరిగి విజయం సాధించాలనే ఈ విధమైన ఆలోచన చేయడం జరిగితే దానిని తెలుగుదేశం నాయకులు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. ఎన్నికల అధికారులు జనసేన పార్టీ నాయకులు పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి గ్లాసు గుర్తు కేటాయించరు. 175 నియోజకవర్గాలలో జనసేన అభ్యర్థుల నియోజకవర్గాలు మినహాయిస్తే మిగతా నియోజకవర్గం గ్లాసు గుర్తు ఎన్నికల అధికారులు కేటాయిస్తారు. అప్పుడు జనసేన పార్టీ సంబంధించిన కార్యకర్తలు మరియు పవన్ అభిమానులు గందరగోళానికి గురై టీడీపీకి వేయాల్సిన ఓటు గ్లాసు గుర్తుపై వేయడం వలన టిడిపి నాయకులకు అధిక నష్టం జరుగుతుంది. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన నాయకులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారా ఒకవేళ న్యాయస్థానం వీరి అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమస్య పరిష్కరిస్తుందా లేదా ఎన్నికల అధికారుల నిర్ణయం మేరకే వదిలేస్తుందా చూడాలి 1999లో అప్పటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్ ఎండి ఫారూఖ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్వర్గీయ ఎస్పీవై రెడ్డి మధ్య గెలుపు ఓటింగ్ శాతం చాలా తక్కువ పార్లమెంట్ అభ్యర్థిగా బాల చెన్నయ్య అనే వ్యక్తి పోటీ చేయడం ఎర్ర రంగు బ్యాలెట్ పేపర్లో బస్సు గుర్తు బాల చెన్నయ్య కు ఎన్నికల అధికారులు కేటాయించడం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్వర్గీయ ఎస్పీవై రెడ్డికి తెల్ల రంగు బ్యాలెట్ పేపర్లో బస్సు గుర్తు కేటాయించడం జరిగింది. ఈ బస్సు గుర్తు గందరగోళం వలన పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బాల చిన్నయ్యకు సుమారు 7000 పైగా ఓట్లు రావడం జరిగింది. ఎన్నికలలో ప్రతి ఒక్క చిన్న అంశాన్ని ఏమరపాటుగా లేకుండా జాగ్రత్తగా ఒళ్లంతా కళ్ళు చేసుకుని సిద్ధపడాలి స్వర్గీయ భూమా నాగిరెడ్డి నామినేషన్ల సమయంలో పొందుపరిచిన పేరు కూడా ప్రత్యర్థి వర్గాలు అభ్యంతరం తెలపడం వాటిని ఎన్నికల అధికారులు ఒకటి రెండు సార్లు పరిశీలించుకొని నాగిరెడ్డి నామినేషన్ సక్రమమని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా గ్లాసు గుర్తు సైకిల్ కు మేలు చేస్తుందా ఫ్యాన్ ను రక్షిస్తుందా చూడాలి...??




## విద్యార్థుల కోసం కలలకు రెక్కలు పథకం



**బేతంచర్ల, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

మహిళల విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కలలకు రెక్కల పథకాన్ని టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు ప్రకటించారు. బేతంచర్ల పట్టణంలోని పట్టణ అధ్యక్షురాలు,బుగ్గన ప్రసన్న లక్ష్మి కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి, లు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాగానే విద్యార్థుల కోసం కలలకు రెక్కల పథకాన్ని అమలు చేస్తారని ఇందులో భాగంగా ప్రొఫెషనల్ కోర్సులు నేర్చుకున్న వారికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా గ్యారెంటీ రుణాలు అందజేస్తామన్నారు వీటికి వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని వారన్నారు అలాగే డోన్ నియోజకవర్గం లో 2024 ఎలక్షన్లలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఓడించి తీరుతామని డోన్ టిడిపి ఇంచార్జ్ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారన్నారు అలాగే జాతీయ మహిళల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళల పాల్గొన్నారు.

## మహిళలకు ఘన సన్మానం



**డోన్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ డివిజన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నలంద హైస్కూల్ నందు శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉందని ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం కోసం, సమాజం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తమ సందేశంలో కొనియాడారు. అలాంటి స్త్రీమూర్తులందరినీ ఈ మహిళా దినోత్సవం రోజున సన్మానిస్తున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళా మణులు లక్ష్మీదేవి ఉపాధ్యాయురాలు భారతి న్యాయవాది లక్ష్మి మహిళా పోలీస్ పార్వతి , మంజుల వాలంటీర్ వారినీ శాలువా, పూలమాల, మేమొంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డోన్ డివిజన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ జాన్సన్ బాబు, జాయింట్ సెక్రెటరీ సామెల్, పాస్టర్ ప్రవీణ్, మేరీ, పవన్ కుమార్ మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## తోటి కార్మికునికి ఆర్థిక సహాయం



**బేతంచెర్ల, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఏఐటియుసి అనుబంధం భవన నిర్మాణ కార్మికుడు పాలిష్ కట్టర్ నజీర్ 38 అనారోగ్యంతో ఈరోజు ఉదయం 5 గంటలకి తుది శ్వాస విడిచాడు అతనికి భార్య సైదాబీ ఇద్దరు కూతుళ్ళు ఒక కుమారుడు ఉన్నారు విషయం తెలుసుకున్న సిమెంట్ నగర్ భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి అతని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ 8500లు అందించినారు చిన్న వయసులోనే మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ



**నంద్యాల/రుద్రవరం, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం పరిధిలోని తిప్పారెడ్డిపల్లి లింగమయ్య స్వామి ఆర్చి దగ్గర సుమారు రూ3.5 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ రమణారెడ్డి మరియు కన్స్ట్రక్షన్ డి ఈ రాజేష్, ఆళ్లగడ్డ అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డి రవికాంత్ చౌదరి, రుద్రవరం అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జీ రాఘవేంద్రారెడ్డి, మండల విద్యుత్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన నాణ్యమైన విద్యుత్ రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం వలన రుద్రవరం మరియు ఆలమూరు సబ్ స్టేషన్ లకు ఓవర్ లోడ్ సమస్య తగ్గుతుందన్నారు. తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చాబోలు రమణయ్య అనే రైతు సర్వేనెంబర్ 16 /1 లో 0.55 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారన్నారు. దీంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అధికారులు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ అధికారులు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణము పూర్తి అయితే తిప్పారెడ్డిపల్లి, ఆర్ నాగులవరం, టి లింగం దిన్నె ,చందలూరు, ముత్తలూరు, నక్కలదిన్నె, నల్లవాగుపల్లి, తదితర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి తన భూమిని దానంగా అందజేసిన తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చాబోలు రమ.

## పోలీస్ వ్యవస్థ రాజకీయ పార్టీలకు పనిచేయడం కాదు ప్రజల కోసం పని చేయండి

● జనసేన నాయకులు విశ్వనాథ్ పిడతల సుధాకర్



**నంద్యాల, మార్చి 8 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జనసేన పార్టీ కార్యాలయంలో విశ్వనాథ్ మరియు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జనసేన కేంద్ర కమిటీ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తూ పోలీస్ వ్యవస్థ రాజకీయ పార్టీలకు తొత్తులు కాగకుండా ప్రజల కోసం పనిచేయాలని జనసేన పార్టీకి చెందిన నాయకులు మంగళగిరి ఓ అపార్ట్మెంట్ లో కేంద్ర కమిటీ జనసేన నాయకుల ఉండగా వారిపై పోలీసుల ప్రవర్తించిన తీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన నంద్యాల జనసేన కన్వీనర్ విశ్వనాథ్, పిడతల సుధాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంగళగిరిలో జనసెన కార్యాలయంలోకి పోలీసులు చొరబడి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం పద్ధతి కాదని పోలీసులు ప్రజల కోసం పని చెయ్యాలి ప్రభుత్వం కోసం కాదన్నారు చేతగాని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాడని వారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో న్యాయబద్ధంగా వెళ్లి ప్రజల తీర్పును గౌరవించాలని హితువుపలకారు. ఈ సందర్భంగా నంద్యాల జనసేన కన్వీనర్ విశ్వనాథ్,పిడతల సుధాకర్ సవాల్ విసురుతూ జగన్ ఒకటే గుర్తుపెట్టుకో మీరు భయపడితే భయపడడానికి ఇక్కడ ఎవరు గాజులు తొడుకొని కూర్చోలేదు ఎదురొడ్డి నిలబడేందుకు సై అంటే సై అంటూ ప్రతి కార్యకర్త తన ప్రాణాలను లెక్కచేయకుండా జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కోసం పోరాడుతాం వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావంటు స్పష్టం చేశారు ఈ సందర్భంగా పోలీసులను హెచ్చరిస్తూ వచ్చే టిడిపి జనసేన పార్టీలు ఉమ్మడి ప్రభుత్వలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులను హెచ్చరించారు.

## ఎల్లమ్మ దేవత గుడి నిర్మాణానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**నంద్యాల/రుద్రవరం, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):**

ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండల కేంద్రానికి చెందిన బైసాని రవి ప్రసాద్ ఎస్/ఓ పెద్ద పుట్టాలు అనువారు గురువారం నాడు రుద్రవరం పొలిమేరలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవత ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా ఆలయ నిర్మాణ కర్త కమతం తాటి రెడ్డి కి 20వేల రూపాయలు నగదు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుంచి ఎల్లమ్మ దేవత పూజలు అందుకుంటూ కొలిచిన వారికి కొంగు బంగారం గా మహిమలు కలిగిన అమ్మవారి గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో విరాళం అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఆర్థిక సహాయం చేయదలచిన వారు కమతం తాటిరెడి మరియు విరి కుమారుడు కమతం రామచంద్రారెడ్డి ని సంప్రదించి అమ్మవారి గుడి నిర్మాణానికి సహకరించగలరనీ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టార్ శ్రీనివాసులు రామచంద్రారెడ్డి పాల్గోన్నారు.



# నూతన టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం





**వెల్దుర్తి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

వెల్దుర్తిలో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కేఈ శాంబాబు.. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని కొత్త బస్టాండ్ కు అతి సమీపంలో టిడిపి కార్యాలయాన్ని పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కేఈ శాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి పార్టీని అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అన్నారు...... ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మల శివశంకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, బొమ్మిరెడ్డి పల్లి సుబ్బరాయుడు, ఎల్ ఈ. జ్ఞానేశ్వర్ గౌడు, టిడిపి మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ పుల్లగుమ్మి నాగేశ్వర్రెడ్డి, అలంకొండ నబి సాహెబ్, బొమ్మిరెడ్డిపల్లి లక్ష్మిరెడ్డి, రామచంద్ర నాయుడు, సూదేపల్లి జయరాముడు, వీరభద్రుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే





**వెల్దుర్తి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ పాలుట్ల రంగస్వామి ఆలయము నందు 1 కోటి 10 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం. శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మకు శ్రీరంగాపురం సర్పంచ్, గూటుపల్లి సర్పంచ్, ఆలయ అధికారులు మేళతాళలతో పూల వర్షంతో స్వాగతం పలికారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులతో కలసి భూమి పూజ చేశారు. శ్రీరంగనాథ స్వామి ఆలయ మండపంలో రాజగోపురం రహదారి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి సుంకన్న, శ్రీరంగాపురం గ్రామం వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వెల్దుర్తి మండలం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎ బలోపేతం లక్ష్యంగా బిజెపి కృషి

**దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే లక్ష్యం**

**పాత, కొత్త మిత్రులతో సయోధ్య యత్నాలు**

**న్యూఢిల్లీ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**



లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్‌డిఎను బలోపేతం చేసే దిశగా బిజెపి కృషి చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లో బలం పెంచుకోవడం కోసం కొత్త మిత్రులను చేర్చుకుంటోంది. పాత మిత్రులను దగ్గరకు తీసుకుంటోంది. 400 సీట్లు లక్ష్యమని చెబుతున్న క్రమంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల్లో బలం కోసం పట్టుదలగా ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు... ఆగ్రహించిన నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకుంటోంది. ప్రధానంగా దక్షిణాదిలో సీట్లు ప ఎంచుకోవాలని చూస్తోంది. పొత్తులు కుదుర్చుకుని మళ్లీ పాత మిత్రులను ఏకతాటిపైకి తెచ్చి బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కి నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పుడు ఈ నినాదాన్ని ఎన్నికల ఫలితాల్లోకి అనువదించడానికి తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం వరకు సమీకరణాలను సెట్ చేయడంలో పార్టీ బిజీగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ , ఉత్తరప్రదేశ్‌లో జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్, హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన తర్వాత కొంత బలోపేతం అయ్యింది. ఇప్పుడు తాజాగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి బీజేపీ మిత్రులను చేరదీస్తోంది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ, ఒడిశా నుంచి అధికార పార్టీలో చేరనున్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ పై చర్చలు జోరందుకున్నాయి. ఈమేరకు ఢిల్లీ వేదికగా జరిగిన చర్చలు ఫలించాయి. 2018లో ఏపీకి నిధుల అంశంలో ఎన్డీయేతో విభేదించి చంద్రబాబు నాయడు కూటమి నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరిగింది. తామైతే మిత్రుల్ని వదులుకోలేదని.. టిడిపి తొందరపడిందని ఎన్‌డిఎ నేతలు చెబుతూ వచ్చారు. ఇక, తాజాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ, పాత మిత్రుల మధ్య పొత్తు మళ్లీ దాదాపుగా ఖరారు అయ్యింది. ఇప్పుడు సీట్ల పంచాయితీ తేలాల్సి ఉంది. బీహార్‌లో బీజేపీ తొలి విజయం సాధించింది. ప్రతిపక్షాల ఐక్యత సాధనకు రూపశిల్పి అయిన నితీష్ కుమార్ పార్టీ ఇండియా విపక్ష కూటమికి దూరమై తిరిగి ఎన్‌డిఎలోకి వచ్చింది. యూపీలో, పశ్చిమ యూపీ రాజకీయాలపై మంచి ప్రభావం చూపిన ఆర్ఎల్‌డీ కూడా ఎన్డీయేలో చేరగా, కర్ణాటకలో జేడీఎస్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో బీజేపీ కూడా విజయం సాధించింది. ఇది ఎన్డీయేలోకి వచ్చే పార్టీల వ్యవహారం. చిన్న స్థాయిలో కూడా ఇతర పార్టీలకు చెందిన నేతలను తమ గూటికి చేర్చుకునేందుకు బీజేపీ రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర నుంచి అరుణాచల్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వరకు చాలా మంది ఇతర పార్టీల నేతలు ఇటీవలి కాలంలో బీజేపీలో చేరారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్‌ను వీడగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తపస్ రాయ్ టీఎంసీని వీడి బీజేపీలో చేరారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బీహార్‌లో ఆర్జేడీ, అరడజనుకు పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటివరకు బీజేపీలో చేరారు. గుజరాత్‌లో కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్ మోద్వాడియా, మాజీ ఎమ్మెల్యే అంబరీష్ దేర్, తమిళనాడులో 16 మంది అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు బీజేపీలో చేరారు. ఎన్డీయే నుంచి వైదొలిగిన పార్టీలు తిరిగి వస్తున్నట్లే పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ పునరాగమనంపై చర్చ సాగుతోంది. తెలంగాణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి లేదా బీఆర్ఎస్ కూడా బీజేపీతో చేతులు కలుపుతుందనే చర్చ జరుగుతోంది. అయితే ఎన్డీయేలోకి తిరిగి వస్తారన్న ఊహాగానాలను అకాలీదళ్ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూపీలో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ విప్‌గా ఉన్న మనోజ్ పాండే, పవన్ పాండే, పూజా పాల్ సహా ఏడుగురు ఎమ్మెల్యేలు, హిమాచల్‌లో కాంగ్రెస్‌కు చెందిన రాజేంద్ర రాణాతో సహా ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా క్రాస్ ఓటు వేశారు. వీరంతా కూడా బీజేపీలో చేరతారనే చర్చ సాగుతోంది. కేరళలో ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ తర్వాత ఇప్పుడు మరో మాజీ సీఎం కరుణాకరన్ కూతురు పద్మజ వేణుగోపాల్ కూడా బీజేపీలో చేరారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్‌డిఎ బలం పెరిగిందనే చెప్పాలి.

# హిందూ బెల్ సిస్టం విరాళం



**వెల్దుర్తి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

వెల్దుర్తి మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో లోని శివాలయం కు హిందూ బెల్ సిస్టంను వెల్దుర్తికి చెందిన పాత్రికేయుడు చిరంజీవి విరాళంగా ఇచ్చాడు. తన తల్లిదండ్రులైన తమ్మిశెట్టి రామయ్య లక్ష్మీదేవిల జ్ఞాపకార్థం దీనిని అందించినట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

- దిగుమతులతో రైతులకు దక్కని గిట్టుబాటు



**న్యూఢిల్లీ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులను పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావసర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని ప్రోత్సహించి రైతులకు చేదోడు వాదోడు గా ఉండాల్సన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుం టున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన భక్తులు

**వరంగల్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## చెలిమిళ్ళమోహన్ గౌడ్ భార్యను పర్యా ర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి




**పెబ్బేరు, మార్చి 08 (పీపుల్ మోటివేషన్):-**

హైదరాబాదులోని మెడికవర్ హాస్పిటల్ నందు పెబ్బేరు మండలం చెల్లిమిళ్ళ గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ భార్య, చికిత్స తీసుకుంటున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జి చిన్నారెడ్డి, ఏఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మరియు వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, పరమర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనుపల్లి గ్రామానికి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ రెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి,రత్నకుమార్ రెడ్డి, తదితరాలు పాల్గొన్నారు.

## మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా..

- అమ్మ ఒక అమ్మతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ
- ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ
- అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అద్భుతం అది ఆడజన్మకే సాధ్యం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**



మహిళలందరికీ ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ దేవుడు ప్రతి జీవికి అని సమయంలో అందుబాటులో ఉం డలేనని అని ప్రాణులలో అద్భు తమైన అమ్మను సృష్టించి ఇచ్చా డన్నారు.ఆ అమ్మ ఒక అమ్మతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ అని ఎమ్మెల్యే తూడి మే ఘారెడ్డి అన్నారు.లోకంతో పాటు మనం అనుకుని ఈ రోజు ఆరోజు అని ఉత్సవాలు చేసుకోవడమే గాని,అసలు ప్రతిరోజూ ప్రతి గడియ అమ్మ ప్రసాదించిన జీవితమే మనదని సృష్టే అమే అయినప్పుడు ఇంక అంతా ఆమెదే అవుతుందని అని అన్నారు. అమ్మ ఎన్నో రూపాలలో మన ముందు నిత్యం కనిపిస్తున్నది అన్నారు. అమ్మ బిడ్డ కు జన్మనిచ్చి,అక్కగా,చెల్లిగా ఒకరికి భార్యగా చేరి, ఆ ఇంటి కోడలిగా ఒదిగి,వదినగా బంధువుగా కీర్తి పొంది,స్నేహంతో ప్రేమలు పంచి,మరో అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అధ్భుతమని అది ఆడజన్మకే సాధ్యం అన్నారు.అన్నింటిలో తానేమీ తక్కువ కాదని నిరూపిస్తూ... వ్యవసాయం నుండి వ్యోమగామి వరకు, ఉద్యోగం,వ్యాపారం,రాజకీయం,కళారంగాలకు వేదికగా మారి సమాజాన్ని చంటి పాపగా మార్చి లాలిస్తూ,పాలిస్తున్న అమ్మలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...అమ్మలూ,మీకందరికీ వందనం, అభివందనం.మహిళ మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## నర్సులు సేవలు సరిగా అందించాలి

- స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింప చేసిన మంత్రి

**వరంగల్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం పర్యటించారు. మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఎంజీఎం ఆసుపత్రిలో నూతనంగా ఉద్యోగంలో చేరిన స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని అన్నారు. కొంతమందికి వేతనాలు అందక ఇబ్బందులకు గురయ్యారని.. 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టిందన్నారు. ఆస్పత్రి పేరుతో భవనాలు నిర్మించి.. ఎంజీఎంకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. అప్పు తెచ్చి డబ్బు వృధా చేశారని విమర్శించారు. ఎవరైన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రి ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# మద్యం అదనపు అమ్మకాల్లో అధికారుల మద్దత్తు అది ఏ పాటో ?






- అదనపు వసూళ్ళు గాలికి వదిలేసిన నిబంధనలు
- సిండికేట్ దందా.. అధికారుల అండ..

**చెన్నారావుపేట, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతంది. మండలం లోని ప్రతీ గ్రామంలో గల్లీ గల్లికి పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు వున్నాయి. కిరణ షాపులు, ఫ్యాన్సీ షాపులు, కూల్ డ్రింక్స్ షాపు లు మద్యం నీ విచ్చల విడిగా అమ్ముతున్నారు. అయినా అబ్కారీ అధికారికి మాత్రం ఇవీ కనిపించవు. స్కూళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలకు అతి సమీపంలోనే ఈ విక్రయాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ఇవన్నీ అధికారుల కను సన్నులోనే జరుగుతున్నాయి అని ప్రజలు వాపోతున్నారు. అనేక మధ్య తరగతి కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితి దిగజారి పోవడమే కాకుండా భార్య భర్తలు నిత్యం గొడవలతో కాలం గడుపుతున్నారు. మరి కొన్ని కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి, దాని వల్ల కుటుంబంలో చదువుతున్న విద్యార్థులు మానసికంగా కృంగి పోతున్నారు. వారు కూడా కుటుంబ పరిస్థితులను బట్టి మద్యానికి బానిస అవుతున్నారు, ఎదిగే కుటుంబాన్ని పోషిస్తా అనుకున్న కుటుంబాల్లో విషాదాన్ని మిగిలుస్తున్నారు. ఇవేమీ పట్టని సిండికేట్ వ్యాపారులు డబ్బే పరమావధిగా విచ్చలవిడిగా రేట్లు పెంచి వ్యాపారం చేస్తున్నారు. మండలం లోని కొన్ని గ్రామాల్లో మద్యం కొనలేక కాపు సారా వైపు మొగ్గు చూపుతున్నారు అని ఇటీవల పలు గ్రామాల్లో. రచ్చ బండల వద్ద చర్చనీయాంశంగా మారింది.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్, వైన్స్, హెూల్ సేల్ షాపు లలో మద్యం జోరుగా బహిరంగంగా అమ్ముతుంటే అధికారులు ముడుపుల కోసమే తప్ప ఆ వైపు కన్నెత్తి చూడరని బహిరంగ చర్చ నడుస్తుంది.మండలంలో రోజు రోజు కు బెల్ట్ షాపులు పుట్ట గొడుగులా పుట్టు కొస్తుంటే ఈ యొక్క బెల్ట్ షాపుల వల్ల అనేక మంది యువత పెడతోవ పడుతున్నారు. మహిళలు చెప్పుకోలేక , మానసికంగ కుంగిపోతునారు , అనేక చోట్ల మద్యం ప్రియులు వల్ల శాంతి భద్రతలకు అటకం కలుగు తునపటికి, నిరోధించ వలసిన అధికారులు ఎవరు కుడా కను చూపు మేరలో కనిపించక పోవడంతో ఇష్టా రాజ్యాంగ వ్యాపారాలు అక్రమంగా సాగిస్తున్నారు, ఇలా అక్రమంగా జరుగుతున్న వ్యాపారులను ఆపాలని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు, నిద్రా వ్యవస్థలో ఉన్న యంత్రంగం మత్తు వదిలి నిఘా పెట్టాలి అని పలు కుటుంబాలను కాపాడాలని మహిళలు కోరుతున్నారు.

## కన్నుల పండుగగా మహాశివరాత్రి మహెూత్సవాలు





**కూనవరం, మార్చి 08 ( పీపుల్స్ మోటివేషన్):-**

అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం కుమార స్వామి గుట్ట,గొమ్ముగూడెం గ్రామంలో గోదావరి నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహెూత్సవం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కన్నుల పండుగగా నిర్వహిస్తారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన ఉదయం నుంచే చుట్టు గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకు న్నారు.దైవ దర్శనానికి వచ్చిన భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా జన సందోహంతో కోలాహలం మారింది.భక్తులు స్వామి యందు భయ భక్తులతో తమ కోర్కెలు తీర్చిన స్వామికి కొబ్బరికాయలు కొట్టి,నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి లక్ష్మీ కుమార్,కమిటీ అధ్యక్షుడు చిలకం హరనాథ్ బాబు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చిన్న పిల్లలు, పెద్దలు కోసం వివిధ రకాల వస్తువులతో కూడిన చిరు దూకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తులైన అభయాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ, భీమవరం వారు మరియు ముత్యాల వెంకట్రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే కూనవరం మండల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సునీల్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు,రాత్రి సమయంలో జరిగే శివరాత్రి జాగారంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్ శాఖ వారు ముందస్తు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.తిరు కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని ఉదయకాలం నుండే ఆలయ కార్య నిర్వాహక అధికారి లక్ష్మీ కుమార్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో ఆలయ గుమస్తా సాయి, ప్రధానార్చకులు మేడిచర్ల నరసింహ శర్మ,పూజారులు గ్రామ పెద్దలు,ప్రజలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సాలెబుడపలో అగ్ని ప్రమాదంతో ఇళ్ళు పూర్తిగా దగ్ధం

**ఎటపాక, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

అగ్ని ప్రమాదంతో సర్వసం కోల్పోయిన ఘటన విసాపురం పంచాయతీ సాలెబుడప గ్రామం లో చోటు చేసుకుంది. సాలెబుడప గ్రామానికి చెందిన కొవ్వాసి ఇడమ ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఇల్లు కాలి బూడిద అయింది. ఇంట్లో ఉన్న 7వేల రూ/ నగదు, బంగారు గొలుసు, ధాన్యం బస్తాలు, రేషన్ బియ్యం, మంచాలు, బట్టలు, వంట పాత్రలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, బ్యాంకు పాసుబుక్ లు, రేషన్ కార్డు, జాబ్ కార్డు లు అన్ని అగ్నికి ఆహుతయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని, అగ్ని ప్రమాదం వల్ల రేషన్ బియ్యం తో పాటు, 10 బస్తాల వరి ధాన్యం కాలిపోయాయని, తినడానికి తిండి, కట్టుకోడానికి బట్టలు కూడా లేవని కొవ్వాసి ఇడమయ్య కన్నీటి పర్యంతమయ్యాడు. పరామర్శించిన సిపిఎం నాయకులు అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు సాలె బుడప గ్రామానికి వెళ్లి కాలిన ఇంటిని సందర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. సిపిఎం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకొనే ప్రయత్నం చేస్తామని అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి ఐవి, నాయకులు ఆకిశెట్టి రాము, పెనుబల్లి ధర్మరాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం | మార్చి 9 | 2024




# ఈరోజు ప్రపంచ మహిళల దినోత్సవం, మహాశివరాత్రి పండుగ

- **మహిళా మణులు వర్ధిల్లాలి**
- **యా దేవి సర్వ భూతేషు బుద్ధి రూపేణ సంస్థి తా :**
- **యా దేవి సర్వ భూతేషు శక్తి రూపేణ స%శీ%స్థితా**
- **యా దేవి సర్వ బోతేషు మాతృ రూపేణ సంస్థి తా :**

**పెబ్బేరు, మార్చి 08 (పీపుల్ మోటివేషన్ న్యూస్):-**

ప్రపంచంలో స్త్రీ లేనిది భూమిపై సృష్టి లేదు ఆది మొదల నుంచి ఆమె పాత్ర ఎంతో ఉంది నిజం చెప్పాలంటే ఆమెకు మించిన శక్తిమంతులు ఎవరూ లేరు మన ఆది ముత్తైదువు కూడా పార్వతి దేవి భూమిపై ఎంతో దుర్భరమైన బానిస బతుకు స్త్రీ మాత్రమే మన తెలంగాణలో రజాకార్ల హయాంలో ఎంతో నీచాతి నీచమైన శిక్షలు వేశారు. పిన్న వయసులోనే బాల్య వివాహాలు చేశారు ఇలాంటివి ఎన్నెన్నో కష్టాలు బాధలు, అవమానాలకు గురై, చిన్న వయసు నుంచి మగవాళ్లు పెత్తనం చెలాయించడం ఇప్పటికే ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయింది ఎన్ని చట్టాలు వచ్చినా, దుర్భర జీవితాలకు గురైన మహిళల పేర్లు చెప్పాలంటే ఒక గ్రంథమే తయారవుతుంది. స్త్రీ, గురించి నిజం చెప్పాలంటే పుట్టిన ఇంటి నుంచి మోహం తెలియని వేరొక ఇంటికి భార్యగావచ్చి బిడ్డలకు జన్మనిచ్చే అత్తమామలకు బావమర్థులులకు, ఆడపిల్లలకు, చాకిరి చేసి ఇది నా బాధ్యత అని ఎంతో శ్రమపడి సంసారాని నిలబెట్టి ఆ ఇంటికి ఒక వారసుల నిచ్చిన అటువంటి స్త్రీ మూర్తిని అదే మగవాడు దౌర్జన్యం చెల్లించడం జరుగుతుంది. కాబట్టి ఎన్నో ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి బాలికలపై స్త్రీలపై అఘాయిత్యాలు, మాన మర్యాదలకు, భంగం కలగకుండా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలి. అదేవిధంగా శివరాత్రి పండగ సందర్భంగా ప్రతి శివాలయాల్లో భక్తులు కోటేతడం జరిగింది. ఆది దేవత మూర్తులైన శివపార్వతులో పండగను, ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు(ఆది ముత్తయిదు అయినటువంటి పార్వతి దేవి తల్లి) ఆశీర్వాదము మహిళాలను ధైర్యంగా అన్ని రంగాలలో ముందుకు నడిపించాలని మహిళలు పురుషులు కోరుకోవడం జరిగింది.



## డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచన మేరకు నిర్ణయం


- **కాళేశ్వరంపై నిపుణుల సలహాలే ముఖ్యమన్న శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

డ్యామ్ సేఫ్టీ అధికారులు, నిపుణుల సూచన మేరకే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల విషయంల నిర్ణయం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వారిచ్చే నివేదిక పరిశీలించి ముందుకు వెళతామని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ సాగునీటికి ఇబ్బందులు లేకుండా.. తాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాళేశ్వరం విషయంలో అవినీతిని పక్కన పెట్టి బిఆర్ఎస్ నేతలు గొప్పలు చెబుతున్నారని అన్నారు. అసలు విషయాలను మాట్లాడడం లేదన్నారు. నీళ్లు నింపాలంటే డ్యామ్ సేఫ్టీ అన్న విషయాన్ని గుర్తించడం లేదన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**



ఈ నెల 11న భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన మరియు ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్ మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారనితెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లుచేయాలన్నారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తో మాట్లాడుతూ కళ్యాణ మండపం వద్ద ఎలక్ట్రికల్,జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కొరకు వసతి ఏర్పాట్లు పర్యవేక్షించలన్నారు. ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచి నీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీవో భద్రాచలం ను ఆదేశించినైనది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. బార్కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బిఈఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవిని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ రవీంద్రనాథ్, డిఆర్డిఓ విద్యాచందన, జిల్లా పరిపాలన అధికారి గన్య, డి ఎం హెచ్ ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో కే దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్ , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట ఏదీ?

- **కఠిన చర్యలు తీసుకోవడంలో పాలకుల విఫలం**

**న్యూఢిల్లీ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఏటా జరుపుకుంటున్నా..వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్నా దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, దాడులు, హత్యలు జరుగుతు న్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృత స్థితి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతు న్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయడంలో విఫలమైనందకు పాలకులు సిగ్గు పడాలి. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువంటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు.
బేటీపడావో,..బేటీ బచావో నినాదాం వినడానికే పరిమితం అయ్యింది. మహిళా సాధికారత గురించి చెప్పడమే తప్ప అవకాశాలు రావడం లేదు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చి ఐదేండ్లు దాటిపోయినా కనీసం ప్రభుత్వ రంగంలోనైనా ఈ చట్టం సరిగ్గా అమలు కాకపోవటం అన్యాయం. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితమన్న భావన అందరిలోనూ ఉండేది. కానీ నేడు ఎందులోనూ తీసిపోమంటూ మహిళామణులు ముందుకు దూసుకెళ్తు న్నారు. పలురంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. అయినా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలకు పరిష్కారం కరువైంది. ఇంటి పని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల, పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు. భారతదేశంలో మహిళలు తమ ఇల్లు, పిల్లలు, పెద్దల కోసం చేస్తున్న జీతభత్యంలేని శ్రమ విలువ కట్టలేం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, వ్యవసాయ, గ్రామీణ కార్మికకుటుంబాల్లోని స్త్రీలు వీటితో పాటు పశువుల పెంపకం, వ్యవసాయ పనులు కూడా చేస్తారు. మంచినీరు, వంటచెరకు, పిల్లలు, వృద్ధుల సంరక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు అందుబాటులో లేకపోవడంతో ఈ మొత్తం బాధ్యత, పనులు ఆడవారి మీదే పడుతున్నాయి. ఇన్ని బాధ్యతలు మోస్తున్నా వారిని మనం పనివస్తువుగా చూడడం సిగ్గుచేటు. రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనం లేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనంలేని సంరక్షణ పనుల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటలకుపైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారు. పని భారం కారణంగా అత్యధిక మంది మహిళలు తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు వదిలేస్తున్నారు. మన దేశంలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవ పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అనుబంధ పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించటం లేదు. ఇక అత్యాచార దోషులను శిక్షించడానికి బదులు దోషులతో మననేతలు అంటకాగుతున్నారు. చివరికి 3,4 ఏండ్ల పసిపిల్లలను కూడా వదలటంలేదు. ఆడవారు ఏ రకమైన బట్టలు ధరించాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇంటిని చక్క దిద్దుకుంటునే ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తోంది. పొలంలోనే కాదు.. సమస్యలపై పోరాటల్లోనూ అగ్రభాగాన నిలుస్తోంది. రంగం ఏదైతేనేమీ అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుత సమాజంలో రాజకీయాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. పొలిటికల్‌లో కీలకమైన పదవులను అలంకరిస్తూ శాసిస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతూ అన్ని రంగాల్లో ఉనికి చాటుతున్నారు. అయితే ఇప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది.రోజురోజుకూ మహిళలపై వేధింపులు పెరిగిపోతున్నా మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదు. తల్లి దండ్రులతో పాటు సమాజంలో ఆడ పిల్లలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. ఈ వివక్షను పారద్రోలిన నాడే నిజమైన మహిళా దినోత్సవంగా గుర్తించాలి.

## వెండి నాగభరణం బహుకరణ



**నెక్కొండ, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్):-**

నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నెక్కొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ ప్రతినిధులు వెండి నాగభరణం బహుకరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా సంఘం సభ్యులు 76 వేల రూపాయల విలువైన వెండి నాగభరణం స్వామివారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , ఆలయ అర్చకులు బి.వి.యన్ శాస్త్రి,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రాపాక అనిల్ కొత్తకొండ గణేష్ కొంగర హైమావతి గారల సమక్షంలో సమర్పించగా విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం పరమశివుడికి పవిత్రమైన మహాశివరాత్రి రోజున అలంకరించారు. ఆర్యవైశ్య సంఘ పరపతి సంఘ%శీ% మహిళలు పొదుపు వేసుకొని ప్రోగు చేసిన నిధులతో సొంతానికి కానీ టూర్లకు గాని వాడకుండా సభ్యుల ఏకాభిప్రాయంతో శివునికి నాగ పడగను చేయించడం జరిగింది. శివరాత్రి సందర్భంగా పరమశివుడికి సమర్పించిన ఈ కార్యక్రమములో దొడ్డ కవిత తాటిపల్లి సురేఖ అనంతుల కల్పన అనంతుల విశాలి, గుమ్మడవెల్లి స్వరూప, మారం సునీత, దొడ్డ హైమావతి ,దొడ్డ సంధ్యారాణి ,దొడ్డ లక్ష్మీ సుధా, గోరంటల రాధా, నంగునూరు ఉమారాణి,నంగు నూరు శైలజ, నంగునూరు సావిత్రి ,తాటి పెల్లి లావణ్య ,చిదురాల లలిత, దుబ్బ పార్వతి ,గన్ను పద్మలత, గన్ను శివరంజని, స్మిలిత ,దాచేపల్లి కవిత తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి, డింగరి శేష పవన్ కుమార్, అనంతుల మురళీధర్, తాటిపల్లి శివకుమార్, దొడ్డ విజయ్ కుమార్,నంగునురు శివయ్య, ధనిష్ఠ,కిషన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సరోజనమ్మకు సన్మానం

- **మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి 10 కేజీల పంచదార రెండు కేజీల టీ పొడి వితరణ**



**భద్రాచలం, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**


అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్లో ఉన్నటువంటి మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు మాతృమూర్తి సరోజమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ నేడు సమాజంలో కడుపున పుట్టిన వారే కాదు పొమ్మంటే తనకు ఏమీ కానీ అభాగ్యులను అక్కున చేర్చుకొని అహర్నిశలు శ్రమిస్తుంది సరోజనమ్మ. వృద్ధాప్యంలో ఉన్న ఎందరో అనాధలకు మాతృమూర్తిగా మారి పరిచర్యలు చేస్తున్న గొప్ప మానవతావాది మాతృమూర్తి సరోజినమ్మ. అలాగే ఆశ్రమానికి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 కేజీల పంచదార రెండు కేజీల టీ పొడిని అందజేయడం జరిగినది. వృద్ధాశ్రమంలో దాదాపు 170 మంది వృద్ధులు అనాధలు ఉన్నారని దాతలు అందరూ ముందుకు వచ్చి వృద్ధాశ్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి సభ్యులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బూరం.నవీన్, బి.సాయి కుమార్, వంశీ, వాసు, పూర్ణ, ఆశ్రమ నిర్వాహకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.
రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు.. గుడ్డి గుర్రం

## ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

**హైదరాబాద్, మార్చి 08 (పీపుల్స్ మోటివేషన్) :**

రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగు తున్న అన్యాయం, జీవో3ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ముగిసింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల వాటా మహిళకు రావాలని.. గత ప్రభు త్వం అమలు చేసిన రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఒక అమ్మాయి చనిపోతే రాజకీయానికి వాడుకున్నారని మండిపడ్డారు. కోర్టు తీర్పు పేరు చెప్పి రేవంత్ రెడ్డి తప్పించుకున్నారన్నారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగులు కన్ఫ్యూజ్‌లో ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరని.. తమ పోరాటం మహిళలకే కానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## కామెడీ టైమింగే నన్ను ఆకట్టుకుంది


### భర్త జాకీ భగ్నానీపై రకుల్ ప్రీత్ కామెంట్

వివాహమైన తర్వాత తొలిసారి తన భర్త జాకీ భగ్నానీ గురించి మాట్లాడారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . అస్సాం వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జాకీ తనకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ చాలా ఎక్కువని చెప్పగా, పక్కనే ఉన్న రకుల్ అది నిజమేనన్నారు. ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. 'జాకీ మంచి మనసు, హాస్య చతురత కలిగిన వ్యక్తి. అతడిలోని కామెడీ టైమింగే తొలుత నన్ను ఆకర్షించింది. తను ఎప్పుడూ సరదాగా ఉంటాడు. చుట్టూ ఉన్నవాళ్లు సంతోషంగా ఉండేలా చూస్తాడు' అని ఆమె అన్నారు. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ హిందీ పరిశ్రమలో ఇటీవల దశాబ్దకాలం పూర్తి చేసుకున్నారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో కామన్ ఫ్రెండ్స్ వల్ల బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. గత మూడేళ్ల నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఫిబ్రవరి 21న వీరి పెళ్లి జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్‌లో జరిగిన వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. వివాహం అనంతరం ఇటీవల అస్సాం టూర్‌కు వెళ్లారు. అక్కడి ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అస్సాం స్టేట్ ఫిల్మ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నాగసాధువులా తమన్నా

ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఓదెల 2'చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి.. ఒక దండము, మరో చేతిలో ఢమరుకం, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతం అనేలా తమన్నా దర్శనమిస్తోంది. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. తమన్నా విషయంలో ఇది అన్ బిలివబుల్ మేకోవర్ అనే చెప్పకోవాలి. ఈ ఏజ్ హీరోయిన్లలో ఏ హీరోయిన్ కూడా ఇలా కనిపించింది లేదు. ఈ ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంటూ.. శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ అనేలా ఉంది. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. ÷ఎఈచీ సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతున్నాయని, 'ఓదెల 2' కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేయబోతున్నారని మేకర్స్ తెలుపుతున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు. కాగా.. సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.




## గ్యాంగ్ ఆఫ్ గోదావరి పోస్టర్ విడుదల

టాలీవుడ్ నటుడు విశ్వక్‌సేన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే విశ్వక్ నటించిన గామి చిత్రం ప్రేక్షకుల ముందుకురాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ సినిమాకు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. అంజలి, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇక మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అంజలి కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తుంది. ఇక ఈ సినిమాను మొదట మార్చి 8న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వల్ల ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. ఇక త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com